
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం
6 ఫిబ్రవరి 2026



# వలస పక్షులకే అందలమా!

## పార్టీ కోసం పనిచేసినోళ్ల పరిస్థితేందీ..!?

- అధికారం చూసి వచ్చినోళ్లకే కీలక పదవులిస్తుండ్రు
- కాంగ్రెస్ సీనియర్ నేతల్లో పెరిగిన ఆందోళన
- మహిళా కమిషన్ చైర్‌పర్సన్ పదవిపై పలువురి కన్ను

**హైదరాబాద్ ఫిబ్రవరి 5 (జనంసాక్షి) :** మహిళా కమిషన్ చైర్‌పర్సన్ పదవిని వలస కాంగ్రెస్ నేతలకు కట్టబెడతారన్న ప్రచారంతో కాంగ్రెస్ నేతలు పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇతర పార్టీ నుంచి ఫిరాయించివారికే ప్రాధాన్యత ఇస్తున్నారని వాపోతున్నారు. వలసొచ్చినవారికే అన్నింట్లో అందలమిస్తే భవిష్యత్తులో మా పరిస్థితేంటని ప్రశ్నిస్తున్నారు.

ప్రస్తుతం రాష్ట్ర మహిళా కమిషన్ పోస్టు ఖాళీగా ఉన్నది. కమిషన్ చైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద పదవీకాలం జనవరి 7న ముగిసింది. పార్టీ కోసం కష్టపడిన తనకు 14 నెలల పదవీకాలం మాత్రమే ఇచ్చారని, కాబట్టి మరోదఫా అవకాశం ఇవ్వాలని శారద తనవంతు ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిసింది. మరోవైపు సీనియర్ కాంగ్రెస్ మహిళా నాయకులు ఢిల్లీ స్థాయిలో పైరవీలు చేసుకుంటున్నట్టు సమాచారం. అయితే, వీళ్లందరినీ పక్కనబెట్టి వలస కాంగ్రెస్ నాయకురాలికి ఈ పదవిని రిజర్వ్ చేసిపెట్టినట్టు గాంధీభవన్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సలహాదారు, సీనియర్ నాయకుడు కే కేశవరావు కుమార్తె గద్వాల విజయలక్ష్మికి చైర్‌పర్సన్ పదవి ఇవ్వాలని నిర్ణయించినట్టు విశ్వసనీయంగా తెలిసింది.

ఈ నెల 10న ఆమె పదవీకాలం ముగుస్తున్నది. దీంతో వెంటనే ఆమెను మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా ని యమిస్తారని చెప్పుకుంటున్నారు. అందు కే కమిషన్ గడువు ముగిసి దాదాపు నాలు గు వారాలు గడుస్తున్నా ఇంతవరకు కొత్త చైర్‌పర్సన్, సభ్యుల నియామకానికి నోటిఫికేషన్ ఇవ్వలేదంటున్నారు. ఈ నెల 16న రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల కోడ్ ఎత్తివేయగానే ఆమెకు పదవి కట్టబెడుతూ అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నట్టు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. విజయలక్ష్మి 2021 ఫిబ్రవరి 11న బీఆర్‌ఎస్ పార్టీ తరఫున జీహెచ్‌ఎంసీ మేయర్‌గా బాధ్యతలు చేపట్టారు. అనంతరం కేశవరావు కాంగ్రెస్‌లోకి వెళ్లినప్పుడు విజయలక్ష్మి కూడా పార్టీ ఫిరాయించిన విషయం విదితమే.



# మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్‌లో 'షాడో' పాలన

## ప్రైవేట్ వ్యక్తి చేతిలో సెక్షన్ ఆఫీసర్ బాధ్యతలు

- సెక్షన్ అధికారి సంగీత నిర్వాకం
- ప్రైవేట్ వ్యక్తికి అధికారిక విధుల అప్పగింత
- ఫైల్‌కు రూ.40 వేలు అక్రమ వసూళ్లు
- అక్రమ నిర్మాణాలకు రక్షణ కల్పన
- ఉన్నతాధికారుల విచారణ డిమాండ్



**మల్కాజిగిరి ఫిబ్రవరి 5 (జనంసాక్షి) :** ప్రభుత్వ కార్యాలయాల్లో జవాబుదారీతనం పెంచాలని ప్రభుత్వం ఆదేశిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితి మారలేదు. మల్కాజిగిరి, మౌలాలి సర్కిల్ కార్యాలయాల్లో టౌన్ ప్లానింగ్ విభాగం వివాదాలకు కేంద్రబిందువుగా మారింది. మౌలాలి సర్కిల్‌లో సెక్షన్ అధికారిగా విధులు నిర్వహిస్తూ మల్కాజిగిరి సర్కిల్‌కు ఇన్‌ఛార్జిగా పనిచేస్తున్న సంగీత నిబంధనలకు విరుద్ధంగా ఒక ప్రైవేట్ వ్యక్తిని 'షాడో' సెక్షన్ అధికారిగా నియమించుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సదరు సెక్షన్ అధికారి తన సొంత ఖర్చులతో ఆ ప్రైవేట్ వ్యక్తిని నియమించుకుని నెలవారీ జీతం ఇస్తూ అధికారిక విధులను అప్పగించినట్లు సమాచారం. ఈ 'షాడో' అధికారి మల్కాజిగిరి, మౌలాలి సర్కిల్ కార్యాలయాల్లో తిష్టవేసి అక్రమ వసూళ్లకు అడ్డాగా మార్చుకున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. కొత్త భవనాలకు అనుమతులు ఇచ్చే ప్రక్రియలో ఫైళ్లను సదరు ప్రైవేట్ వ్యక్తే క్లియర్ చేస్తూ ఫైల్‌కు రూ.40 వేలు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఫిర్యాదులు

లోపలి పేజీలో

## పేదల ఇళ్లు ఇవ్వకుండా కాంగ్రెస్ నిర్లక్ష్యం

**మారేడుపల్లిలో డబుల్ బెడ్ రూం ఇళ్లు కేటాయించాలి: ఈటెల**

- లబ్ధిదారుల ఆందోళనకు మద్దతుగా ఎంపీ ధర్నా
- దుర్మార్గమైన, దిక్కుమాలిన ప్రభుత్వమని మండిపాటు
- పేదల శాపం ఊరికే పోదు.. హెచ్చరిక
- 2017లో పూర్తైనా ఇప్పటికీ కేటాయింపు లేదు



లోపలి పేజీలో

## రేగులకుంట చెరువు పరిధిలో 370 గజాల కబ్జా

- తప్పుడు సర్వే నంబర్‌తో నాలుగంతస్తుల భవనం
- 'జనం కోసం' ఫిర్యాదుకు స్పందన.. వాల్టా చట్టం కింద కేసు
- తహసిల్దార్ వెంకారెడ్డి నోటీసులు జారీ



లోపలి పేజీలో

## బోర్డు విలీనం అంశంపై అవసరమైతే ఢిల్లీలో ధర్నా చేపడతాం: జనతా కాంగ్రెస్ నేషనల్ పార్టీ



# ఉప్పల్ డివిజన్‌కు భారీగా నిధులు

- రూ.4కోట్ల 72 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం
- కాలనీల వాసులకు ప్రొసీడింగ్స్ అందచేసిన మందుముల రజితపర మేశ్వర్ రెడ్డి,పరమేశ్వర్ రెడ్డి
- ఉప్పల్ డివిజన్ కు మరో సారి భారీగా నిధులను రాబట్టినట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు



**ఉప్పల్ ఫిబ్రవరి 05 (జనంసాక్షి):** జీహెచ్ఎంసీ లోనే ఉప్పల్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు.అదే విధంగా రామంతాపూర్ చర్చి కాలనీ,కేటీఆర్ నగర్,లక్ష్మీనారాయణ కాలనీ,శ్రీరమణ పురం కాలనీలో సీసీ రోడ్డు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఉద్దేశంతోసీసీ రోడ్ల మరామ్మతులకు రామంతాపూర్ కేటిఆర్ నగర్ లో రూ.1కోటి 15లక్షల తో సీసీ రోడ్డు నిర్మాణం అదేవిధంగా రామాంతపూర్ శ్రీరమణ పురం లో 1 కోటి 50 లక్షల తో దెబ్బతిన్న సీసీ రోడ్లు నిర్మాణం పాటురామాంతపూర్ చర్చి కాలనీ లో రూ.కోటి 18 లక్షల తో సీసీ రోడ్డు నిర్మాణం చేయాలని లక్ష్మీనారాయణ కాలనీ లో రూ.92 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం నిధులు మంజూరు చేయించి కాలనీ ల అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను రజిత పరమేశ్వర్ రెడ్డి ఆయా కాలనీవాసులకు అంద చేశారు.కార్యక్రమంలో రామంతాపూర్ లక్ష్మీనారాయణ కాలనీ,చర్చి కాలనీ,శ్రీరమణ పురం,కేటీఆర్ నగర్ కాలనీల అధ్యక్షులు ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పబ్లిక్ స్కూల్ అరుట్లలో ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం సర్టిఫికెట్ ప్రదానోత్సవం




**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 5(జనంసాక్షి):** తెలంగాణ పబ్లిక్ స్కూల్ అరుట్లలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వృత్తి విద్య విభాగాలకు చెందిన (రిటైల్, మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్) 30 మంది విద్యార్థులు దసరా సెలవుల్లో నిర్వహించిన 10 రోజుల ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో సర్టిఫికెట్ ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి హాజరయ్యారు. ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వృత్తి విద్య ఉపాధ్యాయుల అంకితభావం, కృషిని ప్రశంసిస్తూ, విద్యార్థులు పొందిన నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేసుకొని ఉజ్వల భవిష్యత్తు దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ మోడల్ స్కూల్స్ అదనపు డైరెక్టర్ శ్రీనివాస్ , ఎస్టిఎఫ్ కన్వీనర్ పద్మజా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుప్రియ , గెజిటెడ్ హెడ్ మాస్టర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్ , కిషన్ నాయక్ , ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి వినతి



**యాచారం, (జనంసాక్షి):** నందివనపర్తి గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరు. చేయాలని కోరుతూ గ్రామ సర్పంచ్ రాయికంటి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారుల నిర్మాణం, తాగునీటి సౌకర్యా లు, పారిశుద్ధ్యం, ప్రజలకు అవసరమైన ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రికి వివరించారు. స్పందించిన మంత్రి గ్రామ అభివృద్ధికి సంబంధిం చిన అంశాలను శ్రద్ధగా పరిశీలించి, సాధ్యమైనంత మేర కేంద్ర ప్రభుత్వం తరఫున సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు నాయిని బుచ్చిరెడ్డి, గోగికర్ రమేష్, జలేందర్ రెడ్డి, ఒంగూరి మల్లేష్, పురుషోత్తం పాల్గొన్నారు.

# రోడ్ల సమస్యలపై జోనల్ జోనల్ కమిషనర్‌కు వినతి



**మల్కాజిగిరి ఫిబ్రవరి 5(జనంసాక్షి):** వాయుపురి కాలనీలో దెబ్బతిన్న రోడ్ల స్థానంలో కొత్త బీటీ రోడ్లు వేయాలని కోరుతూ మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గాంగ్వార్‌కు డివిజన్ కార్పొరేటర్ కొతపల్లి మీనా ఉపేందర్ రెడ్డి వినతిపత్రం అందజేసి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. గురువారం కాలనీ ప్రతినిధులతో కలిసి కమిషనర్‌ను కలిసిన ఆమె, డివిజన్‌లోని కాలనీల రోడ్లకు బడ్జెట్ మంజూరు చేయాలని కోరారు. అలాగే యాప్రాల్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఎస్ఎన్డిపి పనులకు త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గతంలో ఎంపీ ఈటల రాజేందర్ సిఫార్సు చేసిన పనులకు నిధులు మంజూరైనందుకు ఈ సందర్భంగా ఆమె కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## సామాజికవేత్త నపారి చంద్రశేఖర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈఎస్ఐలో భోజన పంపిణీ




**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 05 (జనంసాక్షి) :** స్నేహశీలి, నిరాడంబరుడు, సామాజికవేత్త ఆయన నపారి చంద్రశేఖర్ జన్మదిన పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ మెగాసిటీ ఆధ్వర్యంలో గురువారం ఎర్రగడ్డలోని ఈఎస్ఐ ఆసుపత్రిలో రోగులకు అల్పాహార భోజనాన్ని ఉచితంగా పంపిణీ జరిగింది. ఉదయం 7 గంటల సమయంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మెగాసిటీ అధ్యక్షులు లయన్ రాజేష్ సారంగం నేతృత్వంలో ఆసుపత్రి రోగులకు అల్పాహారాన్ని అందించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ సారంగం మాట్లాడుతూ మృదుస్వభావి, సామాజికవేత్త అయిన తన ఆప్తమిత్రుడు నపారి చంద్రశేఖర్ జన్మదిన పురస్కరించుకొని ఈఎస్ఐ ఆసుపత్రిలో కొంతమంది రోగులకు హితోదిక సేవలు అందించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. సామాజిక సేవా రంగంలో ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతను నిర్వర్తించగలిగితే సమాజంలో అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. లయన్స్ క్లబ్ ఆఫ్ మెగాసిటీ అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టి కొనసాగిస్తుందని, నపారి చంద్రశేఖర్ జన్మదినం రోజున తమ వంతు బాధ్యతగా కొంతమందికి అల్పాహారాన్ని అందించడం సంతృప్తిని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మెగాసిటీ ప్రతినిధులు బి.సత్య నారాయణ, భోగరాజు, లయన్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఓట్టేసి చెబుతున్నా...మా అశీర్వదం మికే



**తాండూరు ఫిబ్రవరి 5(జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 23వ వార్డు వాల్మీకి నగర్ వార్డు ప్రజలు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి పరిమళ రవీందర్ గౌడ్ కు ఒట్టేసి చెబుతున్నాము మా ఆశీర్వాదం మీకేనని హామీ ఇస్తున్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 23వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి పరిమళ రవీందర్ గౌడ్ వార్డులో విస్తృతంగా పర్యటించి వార్డు సభ్యులతో మమేకమై అభ్యర్థించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అభ్యర్థి పరిమళ రవీందర్ మాట్లాడు తూ అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని కోరారు. వార్డుపై తనకు పూర్తిగా అవ గాహన ఉందని ఎక్కడ ఏ సమస్యలు ఉన్నాయో కూడా తెలుసన్నారు. వార్డు ప్రజలు పూర్తిగా తనవైపు ఉన్నారని మున్సిపల్ ఎన్నికల ఘనవిజయం ఖాయ మని అన్నారు. ప్రజల ఆశీస్సులతో విజయం సాధిస్తామని దీమా వ్యక్తం చేశారు.

# హిమాయత్ సాగర్‌లో ఆలయస్థల వివాదం

## అధికారుల చర్యపై ఆగ్రహం



**రాజేంద్రనగర్ ,ఫిబ్రవరి 5(జనంసాక్షి):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హిమాయత్ నగర్ గ్రామంలో దేవాలయం స్థలంలో షెడ్ల నిర్మాణం అంశం వివాదాస్పదంగా మారింది. గ్రామస్థుల అభిప్రాయాలు తీసుకోకుండా కొందరు ఏకపక్షంగా షెడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవడంతో స్థానికుల్లో అసంతృప్తి వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో గురువారం అధికారులు అక్కడ నిర్మిస్తున్న షెడ్ల బేస్మెంట్‌ను తొలగించారు. ఈ చర్యపై మాజీ సర్పంచ్ ఆంజనేయులు వర్గం తీవ్రంగా స్పందించారు. దేవాలయానికి సంబంధించిన అంశాల్లో గ్రామస్థులందరితో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, బీఆర్ఎస్ ఇన్చార్జ్ పట్లోళ్ల కార్తీక రెడ్డి, కిస్మత్పూర్ మాజీ ఉపసర్పంచ్ నీరుడు శేఖర్ ముదిరాజ్, బీఆర్ఎస్ అధ్యక్షుడు రావులకోళ్ళ నాగరాజ్, మల్లారెడ్డి తదితరులు గ్రామాన్ని సందర్శించి, కూల్చిన బేస్మెంట్‌ను పరిశీలించారు.నాయకులు మాట్లాడుతూ దేవాలయం గ్రామ ప్రజలందరి సొత్తని, ఆరోపణలు మానుకొని ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. గ్రామంలో అన్ని మతాల ప్రజలు సఖ్యతతో జీవిస్తున్నారని స్థానికులు స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధి విషయంలో విరాళాల వివరాలు పారదర్శకంగా వెల్లడించాలని, ఇకపై ఏ నిర్ణయమైనా గ్రామస్థుల సమ్మతితోనే తీసుకోవాలని పలువురు గ్రామస్థులు కోరుతున్నారు.

## అభివృద్ధే లక్ష్యంగా డివిజన్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, ఫిబ్రవరి 05 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ లోని అనుమగల్, సాయిబాబా కాలనీల లో జరుగుతున్న అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, కాలనీవాసులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ లోని ప్రతి కాలనీలో మౌలిక వసతులను కల్పించడమే నా ధ్యేయం అని వారు అన్నారు. నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టాలని అధికారులకు వారు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. దీర్ఘ కాలంగా ఉన్న రోడ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగవంతంగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని వారు తెలిపారు. అభివృద్ధే లక్ష్యంగా ప్రతి కాలనీకి మౌలిక వసతులు కల్పిస్తూ, హయత్ నగర్ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతామని వారు హామీ ఇచ్చారు. సీసీ రోడ్ల నిర్మాణానికి స్థానికులు విజ్ఞప్తి చేయడంతో సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించిన కార్పొరేటర్, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి అంచనా వ్యయం సిద్ధం చేసి త్వరితగతిన పనులు ప్రారంభించాలని ఆదేశించారు. బస్తీ అభివృద్ధికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బీజేపీ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, కాలనీ అధ్యక్షులు రమేష్, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్, మహేందర్, జెనిగే కుమార్, జయ ఈశ్వర్, బోడ శ్రీ రాములు, జెనిగే గిరి, గంగాని రాము, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# నిధితులను కఠినంగా శిక్షించాలి

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- యువ న్యాయవాది స్వప్న కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత



**మొయినాబాద్, (జనంసాక్షి):** కేతిరెడ్డిపల్లి గ్రామంలోని న్యాయవాది స్వప్న ఉదాంతం రాష్ట్ర ప్రజలకు మొత్తం బాధ కలిగిందని, అడ్డ బిడ్డ న్యాయవాదిగా చదివి ప్రాక్టీస్ చేసి రేపో మరో పెళ్లి చేసుకొన్నే అడ్డ బిడ్డను ఆస్తి తగదలతో సొంత కుటుంబ సభ్యులే హత్య చేయడం దారుణమని అన్నారు.స్వప్న హత్యను ఎవరుకూడా జీర్ణించుకోవడంలేదని తెలిపారు. పోలీసులకు పిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం దారుణమని తెలిపారు. పోలీసులు చర్యలు తీసుకొని ఉంటే ఈ దారుణం జరిగేది కాదేమోనాన్ని తెలిపారు. ప్రభుత్వాని ఒకటే కోరుతున్న.. హైదరాబాద్ కుతవేట దూరంలో ఉన్న కేతిరెడ్డిపల్లి గ్రామంలో ఇంత దారుణం జరిగిందంటే ఎంతో ఘోరమని తెలిపారు. దుండగులకు పోలీసులంటే భయం లేకుండా పోయిందని అన్నారు. హైదరాబాద్ నగరంలో దుండగులు రైపోలు చూపించి డబ్బులు లేకెళ్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో మహిళ్లపై రోజు రోజుకు దారుణాలు పెరుగుతూ.. అడ్డబిడ్డలకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. అడ్వకేట్ కు సంబంధించిన ఏ లాయర్కైన ప్రొటెక్షన్ యాక్ట్ చట్టంలో ఉంటుందని, దానిని సవరణ చేసి దాదాపూ రెండు సంవత్సరాల నుండి బిల్లు పాస్ కాకుండా అస్సెంబ్లీలో పెండింగ్లో పెట్టారని తెలిపారు. త్వరగా బిల్లును పాస్ చేయాలని ప్రభుత్వనికి విజ్ఞప్తి చేశారు. యువ న్యాయవాది స్వప్న హత్యకు సంబంధించి రాష్ట్ర ముఖ్య మంత్రి వెంటనే స్పందించాలని అన్నారు. ఈ సంఘటనకు సంబంధించిన నేరస్తులను జైల్లో పెట్టినకి కఠినశిక్ష విధించాలని అన్నారు. లాయర్లు అందరూ కలిసి కోర్టులో ధర్నా చేయాలని సూచించారు. ఫస్ట్ ట్రాక్ కోర్టులో త్వరతగతిన శిక్ష పడాలని అన్నారు. మరో అడ్డబిడ్డలకు ఇలాంటి దారుణాలు జరగకుండా ఉండాలని, తెలిపారు. యువ న్యాయవాది స్వప్న కుటుంబానికి గ్రామస్థులలో కలిసి అండగా ఉంటామాని అన్నారు.

## ఆలంపూర్‌ను సందర్శించిన కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు



**కొడంగల్, ఫిబ్రవరి 05 (జనంసాక్షి):** కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల హిస్టరీ, పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్, తెలుగు మరియు హిందీ విభాగాలకు చెందిన విద్యార్థులు విద్యావిషయక అవగాహన పెంపొందించుకునే లక్ష్యంతో తెలంగాణ దేవాలయాల పట్టణం ఆలంపూర్‌లోని ప్రసిద్ధ శక్తి పీఠం శ్రీ జోగు లాంబ దేవాలయం ,బాదామి చాళుక్యులు నిర్మించిన నవబ్రహ్మ దేవాల యాలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జోగులాంబ ఆలయ చారిత్రక ప్రాముఖ్యత, శక్తిపీఠం విశిష్టత, ఆలయ శిల్పకళ, వాస్తుశిల్ప సౌందర్యం, అక్కడ గల వివిధ శాసనాల గూర్చి అధ్యాపకుల ద్వారా వివరాలు తెలుసుకున్నారు. శ్రీ బాలబ్రహ్మేశ్వర స్వామి దేవాలయంతో పాటుగా అక్కడ గల ఇతర ఆలయాలను కూడా సందర్శించి అధ్యయనం చేశారు. అదే విధంగా ఆ ప్రాంతానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాల ను కూడా అధ్యయనం చేసారు. ఈ క్షేత్ర పర్యటన ద్వారా తమ పాఠ్యాంశాలకు అనుబంధంగా ప్రాయోగిక అవగాహన లభించిందని విద్యార్థులు తెలిపారు. ఇలాంటి విద్యా పర్యటనలు విద్యార్థుల్లో అధ్యయన ఆసక్తిని, అభ్యసన పుష్టిని కల్గిస్తాయని, సాంస్కృతిక అవగాహనకు, జాతీయ సమైక్యతకు తోడ్ప డుతాయని ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి ,అధ్యాపకులు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కళాశాల అధ్యాపకులు డా.ఇ.సోమ్లా, డా.జైపాల్, బి.నర్సిములు, యం. నారాయణ, బాలమణి , బి.ఎ విద్యార్థులు పాల్గొన్నారు.

## జ్ఞాన తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములవుదాం

### గ్రంథాలయం ఏర్పాటు చేసే అభ్యర్థులను ఎన్నుకోవాలి

### విపంచి ఫౌండేషన్ ఛైర్మన్ అనుముల శ్రీనివాస్



**హయత్ నగర్, ఫిబ్రవరి 05 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ మున్సిపల్, కార్పొరేషన్ లలో ఫిబ్రవరి 11 న జరిగే ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్డులు తమ వార్డులలో ప్రచారానికి వెళ్ళినప్పుడు ఓటర్లకు మద్యం సీసాలు, డబ్బులు, బహుమతులతో ప్రలోభ పెట్టకుండా తమ అభివృద్ధి కార్యక్ర మా ల్లో గ్రంథాలయాల ఏర్పాటు కూడా ఒక అంశంగా తమ మేనిఫెస్టోలో ఏర్పాటు చేయాలని వారు కోరారు. తమ వార్డుల్లో జ్ఞానాన్ని అందించే గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తామని ఓటర్లకు హామీ ఇవ్వాలని, గెలిచిన అభ్యర్థులు తమ వార్డుల్లో ఉన్న కమ్యూనిటీ హాల్, పార్కుల్లో ఒక గ్రంథాలయం ఏర్పాటు చేయాలి అని తెలియజేశారు. ఓటర్ల ఆరోగ్యం పాడు చేసే మద్యం వంటి ప్రలోభాలకులోనూ చేయకుండా జ్ఞాన తెలంగాణ నిర్మించడంలో పాలు పంచుకోవాలని వారు అభిప్రాయపడ్డారు. ఓటర్లు కూడా తాము చెల్లిస్తు న్న ఆస్తి పన్నులో గ్రంథాలయ సెస్సు 8 శాతం చెల్లిస్తున్నాం, వారి వద్దకు ఓటు అడగాడానికి అభ్యర్డులు వచ్చినప్పుడు తమ వార్డుల్లో గ్రంథాలయ ఏర్పాటు చేయమని అడగాలి. గ్రంథాలయ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన వారికే ఓటు వేయాలని ఫౌండేషన్ ఛైర్మన్ అనుముల శ్రీనివాస్ ఇచ్చిన పిలుపు అందుకుని విపంచి ఫౌండేషన్ రంగారెడ్డి జిల్లా సమయ్వయ కర్త శివశెట్టి శివ ప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో గెలిచిన కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, చైర్మన్లు, మేయర్లు గ్రంథాలయం ఏర్పాటు చేస్తే విప ంచి ఫౌండేషన్ బృందం ద్వారా పుస్తకాలు, సహాయ సహకారాలు అంది స్తామని, ఆసక్తి గలవారు 9010324446 నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

## విద్యార్థుల శ్రేయస్సు కోసమే కంటి పరీక్షలు

- లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృతం చేస్తాం
- లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆర్ శరణు బసప్ప




**తాండూరు ఫిబ్రవరి 5(జనంసాక్షి):** విద్యార్థుల శ్రేయస్సు కోసమే కంటి పరీక్షలు నిర్వహించామని లయన్స్ క్లబ్ అధ్యక్షులు శరణు బసప్ప పేర్కొన్నారు. గురువారం లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో బషీరాబాద్ మండలం గొట్టిగ కుర్దు పాఠశాలలో విద్యార్థులకు ఉచిత కంటి శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆర్ శరణు బసప్ప మాట్లాడుతూ పేద విద్యార్థులకు సేవ చేయడం జీవితంలో చాలా సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. మానవసేవయే మాధవ సేవగా భావిస్తామన్నారు. ట్రెజరర్ గౌరీ శంకర్ , జనరల్ సెక్రెటరీ శివకుమార్ మెంబర్ ఎల్ సంగప్ప మరియు సాధురాం హాస్పిటల్ డాక్టర్స్ బృందం,పిఆర్.ఓ యాదగిరి పాల్గొని 149 మంది విద్యార్థినీ,విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో దాదాపుగా 15 మందికి కళ్ళజోళ్ళు ఉచితంగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పార్వతి దేవి, మేడిశెట్టి శంకర్ , ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేటలో ఎయిర్‌టెల్ ఉద్యోగుల కోసం ట్రాఫిక్ పై అవగాహన



**సికింద్రాబాద్(జనంసాక్షి):** రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేయ డం, బాధ్యతాయుతమైన రహ దారి ప్రవర్తనను ప్రోత్సహించాలనే లక్ష్యంతో, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ బేగంపేట పరిధిలోని బేగంపేట ఎయిర్ టెల్ భవనంలో గురువా రం ఎయిర్‌టెల్ ఉద్యోగుల కోసం ట్రాఫిక్ అవగాహనకార్యక్రమాన్ని నిర్వహిం చారు. కార్య క్ర మం ద్వారా ఉద్యోగులు తమ స్వంత భద్రతతో పాటు ఇతర రహదారి విని యోగ దారుల భద్రతను కాపాడు కో వాలంటే ట్రాఫిక్ నిబంధనలు కట్టుదిట్టంగా పా టించాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు.ముఖ్యంగా అ తివేగం వల్ల కలిగే ప్రమాదాలు, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, హెల్మెట్, సీటు బెల్ట్ తప్పనిసరి వినియోగం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు, ట్రాఫి క్ సిగ్న ల్స్ పాటించడం, లేన్ డిసిప్లిన్ వంటి అంశా లపై విపులంగా వివరించారు. కార్యక్రమానికి హాజరైన తిరుమల గిరి ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ జి.శంకర్ రాజు మాట్లాడుతూ క్రమశిక్షణతో వాహనాలు నడపడం ద్వారా రో డ్డు ప్రమాదాలను నివారించి అమూల్యమైన ప్రాణాలను కాపాడ వచ్చని ఆయన తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ, సమాజంలో ఇతరులకు కూడా అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత అంబాసిడర్లుగా మారాలని ఉద్యోగులను కోరారు.ఈ కార్యక్రమానికి హీరో మోటార్స్ నుండి సాదిక్, ప్రవీణ్, ఎయిర్‌టెల్ సీఈఓ అజయ్ అనంత్ పద్మనాభన్, నోడల్ హెడ్ గీత, నోడల్ ఆఫీసర్ సంతోష్ తదితరు లు హాజరయ్యారు.



## కిషన్ పల్లిలో ఉన్న 731 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిని కాపాడాలి



**యాచారం, ఫిబ్రవరి 5(జనంసాక్షి):** మాల్ అనుబంధ గ్రామమైన కిషన్ పల్లి లో ఉన్న 731 సర్వే నెంబర్ ప్రభుత్వం భూమి ఉంది. ఇందులో కొన్ని ఇండ్లు, ప్రభుత్వ పాఠశాల,వాటర్ ట్యాంక్, పశువుల దొడ్లు ఉన్నాయి, అందులో ఇంకా కొంత మిగులు భూమి ఉంది, దాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించి అక్రమ కట్టడాలు కడుతున్నారు కావున ఆ కట్టడాలకు గ్రామ పంచాయతీ నుండి ఎలాంటి అనుమతులు మరియు నల్లా కలెక్షన్ ఇవ్వకూడదు అని గ్రామ సర్పంచ్, కార్యదర్శి బెల్లి అశోక్,రాజు లకు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. అదే విధంగా గ్రామంలో అంగన్‌వాడి భవనం,డ్వాక్రా భవనం లేక చిన్నారులు, మహిళలు ఇబ్బంది పడుతున్నారు కావున ఆ స్థలాన్ని ప్రభుత్వ భవనాలు కట్టడానికి కానీ క్రీడా స్థలానికి కాని కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లమ్మ,వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రైతు అదృశ్యం ఎక్కడ ఉన్న ఇంటికి తిరిగి రా నాన్న కుమారులు..!!



**నవాబుపేట్, ఫిబ్రవరి 5 (జనంసాక్షి):** నవాబుపేట్ మండల పరిధిలోని ఎల్లకొండగ్రామానికి చెందిన కట్లె మల్లయ్య తండ్రి బుచ్చయ్య వయసు 51 సంవత్సరాలు కులం బిసి(కురువ) వ్యక్తి గ్రామం నుంచి వెళ్లి 15 సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు జాడ తెలియడం లేదు ఎక్కడెక్కడ తిరిగిన గాని ఫలితం లేకుండా పోయింది 2011లో ఇంటి నుంచి మతిస్థిమి తం సరిగా లేక వెళ్ళినాడు ఇప్పటివరకు ఎక్కడున్నాడో తెలియదు. ఈ వ్యక్తి ఎక్కడైనా కనిపిస్తే మాకు తెలియ చేయగలరని కుటుంబ సభ్యులు కోరుతున్నారు లేదంటూ బంధువుల దగ్గర తెలిసిన వాళ్ల దగ్గర ఆరా తీసిన ఏ ఇలాంటి లాభం లేకపోయిందని బాధప డింది నాన్న నువ్వు ఎక్కడున్నా ఇంటికి తొందరగా తిరిగి రా వాలని కువ ారులు శివకుమార్, గోవర్ధన్, శ్రీనివాస్ కోరుచున్నారు. అదేవిధంగా గ్రామం లో మంచి పేరునఉన్న వ్యక్తి అనుకోకుండా మతిస్థిమితం సరిగా లేకపో వడంతో ఎక్కడికి వెళ్లాడు తెలవక తిరిగి తిరిగి చాలా ఇబ్బందులకు గురి అయిన కుటుంబం ఎవరికైనా తెలిస్తే ఈ మా నంబర్కు 9701970774 గల నెంబర్ కు సమాచారం తెలిపాలని కోరుచున్నారు మాపై దయవుంచి ఎవరికైనా కనిపించిన ఎడల వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలి
- ఆశా వర్కర్లకు రూ.26 వేల వేతనం, రూ.10 వేల పెన్షన్ ఇవ్వాలి



**కాప్రా, ఫిబ్రవరి 5 (జనంసాక్షి) :** తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని యూనియన్ నాయకులులత పిలుపునిచ్చారు. గురువారం యు.పి.హెచ్.సి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లతో కలిసి ఆరోగ్య కేంద్ర డాక్టర్‌కు తమ డిమాండ్లతో కూడిన మెమోరండంను సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులులత, సిఐటియు మేడ్చల్ జిల్లా నాయకులు ఉన్నికృష్ణలు మాట్లాడుతూ... ఆశా వర్కర్లపై పెరుగుతున్న పనిభారం, తగిన వేతనం లేకపోవడం, ఉద్యోగ భద్రత లేకుండా పనిచేయా ల్సిన పరిస్థితులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆరోపించారు. ప్రజారోగ్య వ్యవస్థలో కీలకంగా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు కనీస హక్కులు కూడా కల్పించకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. ఆశా వర్కర్లకు నెలకు కనీస వేతనం రూ.26,000, పెన్షన్ రూ.10,000 మంజూరు చేయాలని, పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ సమ్మె అవసరమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యు.పి.హెచ్.సి ఆశా వర్కర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ను ప్రారంభించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**సికింద్రాబాద్ (జనంసాక్షి):** ప్రజల అవసరాలను తెలుసుకొని వాటిని పరిష్కరించడం నా బాధ్యత అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్. అన్నారు. గురువారం సనత్ నగర్ డివిజన్ లో పర్యటించి 56.40 లక్షల రూపాయల విలువైన అభివృద్ధి పనులు ప్రారంభించారు. ముందుగా భగత్ సింగ్ పార్క్ లో రూ.4.90 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను ప్రారంభించారు. ఈ సందర్భం గా పార్క్ లో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనుల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన అవసర మైనచర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు అనంతరంఎస్ఆర్టీ లో రూ. 20.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. అక్కడి నుండి లింగయ్య నగర్ లోని గౌతమ్ స్కూల్ వద్దకు చేరుకొని అక్కడ 14.20 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. చివరగా అశోక కాలనీలోని పార్క్ వద్ద 16.80 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న ఓపెన్ జిమ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్న విషయాన్ని గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజ కవర్గాన్ని అభివృద్ధి లో ఆదర్శంగా నిలపాలనే లక్ష్యంతో తాను పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలన్ లక్ష్మి, అమీర్ పేట డీసీ సుజాత, డీఈ రమేష్, ఏఈ జమీర్, వాటర్ వర్క్స్ మేనేజర్ హిందూ జా, ఎలెక్ట్రికల్ డీఈ సుధాకర్, హార్టికల్చర్ అధికారి సిద్దు, , బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు సురేష్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా... పిఏసి చైర్మన్ అరికెపూడి

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 05 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ప్రత్యేక నిధులు వెచ్చించడంద్వారా అన్ని రంగాలలో తీర్చిదిద్ది గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే ఒక సమున్నత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్, అరికెపూడి గాంధీ ధీమాను వ్యక్తం చేశారు. ఈ మేరకు శేరిలింగంపల్లి డివిజన్ పరిధి తారా నగర్, రైల్ విహార్, హుడా ట్రేడ్ సెంటర్, నల్లగండ్ల ఫ్లై ఓవర్, సురభి కాలనీ, భాగ్యలక్ష్మి ఎంక్లేవ్, మారుతి నగర్, మాధవ హిల్స్, స్ప్రింగ్ వ్యాలీ, వుడ్ లాండ్ ప్రీమియర్, శిల్పా గార్డెన్ సెంట్రల్ పార్క్ ఫేజ్ 1, సెంట్రల్ పార్క్ ఫేజ్ 2, పెరల్ విలేజ్, క్యాంమ్లెట్ లేఅవుట్, క్రాంతి వనం తదితర కాలనీలలో 17.33 కోట్ల 80 వేల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు గురువారం పిఏసి చైర్మన్ శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శేరిలింగంపల్లి ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా తాను ముందుకు సాగుతున్నానన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధి తారా నగర్, రైల్ విహార్, హుడా ట్రేడ్ సెంటర్, నల్లగండ్ల ఫ్లై ఓవర్, సురభి కాలనీ, భాగ్యలక్ష్మి ఎంక్లేవ్, మారుతి నగర్, మాధవ హిల్స్, స్ప్రింగ్ వ్యాలీ, వుడ్ లాండ్ ప్రీమియర్, శిల్పా గార్డెన్ సెంట్రల్ పార్క్ ఫేజ్ 1, సెంట్రల్ పార్క్ ఫేజ్ 2, పెరల్ విలేజ్, క్యాంమ్లెట్ లేఅవుట్, క్రాంతివనం తదితర కాలనీలలో 17.33 కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులతో నూతనంగా చేపట్టబోయే సిసి రోడ్లు, కమ్యూనిటీ హాల్, ఓపెన్ జిమ్, స్పోర్ట్స్ కాంప్లెక్స్, షటిల్, బాల్ బ్యాడ్మింటన్, పార్క్ ప్రహరీ గోడ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం హర్షణీయమన్నారు. వందల కోట్ల రూపాయల భారీ నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆయా డివిజన్లు, కాలనీలలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడంద్వారా కాలనీ ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి కాలనీలో ప్రాధాన్యత క్రమంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి శాశ్వత పరిష్కార దిశగా పక్కా ప్రణాళికతో కార్యాచరణలను రూపొందించి అమలు చేయడం జరుగుతుందన్నారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దే క్రమంలో భాగంగా ప్రజలకు



మెరుగైన జీవన ప్రమాణాలు పెంపొందించుటకు మౌలిక వసతుల కల్పనకై కోట్ల రూపాయల నిధులు వెచ్చించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంసంసిద్ధంగా ఉందని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

**3.91 కోట్ల 80 వేల రూపాయల నిధులతో కొండాపూర్ డివిజన్ పరిధిల**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కొండాపూర్ డివిజన్ పరిధిలో 3 కోట్ల 91 లక్షల 80 వేల రూపాయల ప్రభుత్వ నిధుల అంచనా వ్యయంతో డివిజన్ పరిధి ప్రేమ్ నగర్ ఏ బ్లాక్, రాజరాజేశ్వర కాలనీ, శ్రీరాంనగర్ ఏ బ్లాక్, 8వ బెటాలియన్, కొత్తగూడ, గోల్డెన్ తులిప్, కావూరి హిల్స్, పత్రికానగర్ తదితర కాలనీల పరిధిలో సిసి రోడ్ల నిర్మాణపు పనులకు, ఓపెన్ జిమ్, కమ్యూనిటీ హాల్, స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణపు పనులకు రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ గురువారం శంకుస్థాపన గావించారు. డివిజన్ పరిధిలో 3.92 కోట్ల 80వేల రూపాయల ప్రభుత్వ నిధుల అంచనాతో సిసి రోడ్లు, స్మశాన వాటిక ప్రహరీ గోడ, కమ్యూనిటీ హాల్ తదితర పలు అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ పరిధి నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలపై గులాబీ జెండా పక్కా ఎగురవేస్తాం

- మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి
- మొయినాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సబిత ఇంద్రారెడ్డి



**మొయినాబాద్, ఫిబ్రవరి 05, (జనంసాక్షి):** మున్సిపాలిటీలపై గులాబీ జెండా పక్కా ఎగరవేస్తామని మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం మొయినాబాద్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన వార్డుల కౌన్సిలర్ అభ్యర్థుల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని సబిత ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీపై పక్కగా బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తామన్ని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఎఒక హామీ అమలుచేయలేదన్నారు. జరగనున్న ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఖచ్చితంగా బుద్ధి చెప్తారని,అన్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యంమని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులంత కలిసికట్టుగా సమన్వయంతో కష్టపడితే భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని సబిత ఇంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. చేవెళ్ల నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలపై తప్పకుండా బీఆర్ఎస్ పార్టీ గులాబీ జెండా ఎగరవేస్తామన్ని సబిత ఇంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త నరసింహారెడ్డి, నరోత్తంరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వప్న, సీనియర్ నాయకులు అల్లం శ్రీనివాస్ రెడ్డి, మాణిక్ రెడ్డి, రాఘవరెడ్డి, మన్నె పభాకర్ రెడ్డి తూర్పు దితేందర్ రెడ్డి సర్పంచ్ కృష్ణ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నూనె గింజల పంట సాగుతో రైతులకు అధిక లాభాలు

- ప్రొద్దు తిరుగుడు పంట సాగుపై రైతులకు శిక్షణ
- పడకల్ గ్రామంలోని 50 మంది రైతులకు అవగాహన కల్పించిన అధికారులు
- రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారిని ఉషా




**తలకొండపల్లి ఫిబ్రవరి 05(జనంసాక్షి):** తలకొండపల్లి మండలం,పడకల్ గ్రామంలో నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ స్కీం క్రింద ప్రొద్దుతిరుగుడు పంట సాగు పై గురువారం వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.రైతుల అవగాహన సదస్సుకు జిల్లా వ్యవసాయ అధికారి ఉషా,అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ పద్మజ,ఆమనగల్ ఏడిఏ శోభారాణి,కె.వి.కె శాస్త్రవేత్త హిమబిందు,పడకల్ గ్రామ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు రమాదేవి, వ్యవసాయ అధికారి రేణుక చక్రవర్తిని ముఖ్య అతిథులుగా హాజరైనారు.ఈ సందర్భంగా రైతులకు ప్రొద్దు తిరుగుడు,వేరుశెనగ పంటల సాగుపై రైతులకు తగు సూచనలు,సలహాలను ఇచ్చారు.అనంతరం గ్రామంలోని 20 మంది రైతుల పంట పొలాలను సందర్శించి ప్రొద్దుతిరుగుడు పంట స్థితిని పరిశీలించారు.శిక్షణలో భాగంగా విత్తనాల ఎంపిక,సరైన కాలంలో విత్తే సమయం, ఎరువుల వినియోగం,నీటి నిర్వహణ,పురుగు,రోగ నియంత్రణ మరియు అధిక దిగుబడి సాధించే ఆధునిక పద్ధతులపై వివరంగా రైతులకు తెలియజేశారు. నూనెగింజల పంటల సాగు ద్వారా రైతులు అధిక లాభాలు పొం దవచ్చని సూచించారు.ఈ సందర్భంగా పంట సాగు విధానంపై రైతులకు అవ గాహన కల్పించినందుకు అధికారులకు,రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# 24వ వార్డులో త్రిముఖ పోటీ

- కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిల మధ్యనే పోటీ
- అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా...
- ఒక్క ఛాన్స్ ఇస్తే రూపు రేఖలు మారుస్తా.. మరోసారి అవకాశం ఇవ్వండి మరింత అభివృద్ధి పరుస్తా



**తాండూరు ఫిబ్రవరి 5(జనంసాక్షి):** మున్సిపల్ పరిధిలోని 24 వ వార్డులో ఎన్నికల నేపథ్యంలో త్రిముఖ పోటీ నెలకొంది కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపిల మధ్య హోరాహోరి పోటీ కొనసాగుతుంది. 24 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి పోలీస్ బాలకృష్ణారెడ్డి, బిజెపి బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి సాహూ శ్రీలత లక్ష్మీకాంత్ బిఆర్ ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి కోట్రిక నాగలక్ష్మి శ్రీకాంత్ ముగ్గురు కౌన్సిలర్ అభ్యర్థులు బరిలో నిలిచారు. త్రిముఖ పోటీలో ఓర ఓరిగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఓటర్లను ఆకర్షిం చుకునేందుకు తమ వైపు తిప్పుకుంటూ వార్డ్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఓటర్ల నాడిని గుర్తించి వార్డులో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పుకొస్తున్నారు. ముగ్గురు కౌన్సిలర్ అభ్యర్థులు స్థానికులు కావడంతో 24వ వార్డులో ప్రచారం హోరాహోరీగా కొనసాగుతుంది.రాజకీయ అనుభవం ఉన్న మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కోట్రికా విజయలక్ష్మి కోడల్





నాగలక్ష్మి ప్రచారంలో దూసుకుపోతున్నారు. అదేవిధంగా భారతీయ జనతా పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి లక్ష్మీకాంత్ మాజీ కౌన్సిలర్ అనుభవమున్న రాజకీయ నాయకురాలు ప్రచారం నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పోలీస్ బాలకృ ష్ణారెడ్డి యువ నాయకుడు వార్డుపై పూర్తి అవగాహ న కలిగి ఉండడంతో వార్డులో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ముందుకు సాగుతున్నారు. ఎవరికి వారు ప్రచారంలో నిమగ్నమై ముందుకు సాగుతున్నారు.. అభివృద్ధికి ప్రజలు పట్టం కడతారా అనుభవాగ్నులకు ప్రజలు పట్టం కడతారా అనేది చర్చనీయఅంశమైంది.త్రిముక పోటీలో విజయం ఎవరి వైపు ఉందో వేచి చూడాల్సిందే.

## బిజెపికి అవకాశం ఇస్తే...

## మున్సిపాలిటీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

### చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి




**తాండూరు ఫిబ్రవరి 5(జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీకీ అవకాశం ఇస్తే తాండూర్ మున్సిపాలిటీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి యు రమేష్ కుమార్ పట్టణంలో ని1, 24, 27,25,34, 33,31,28వ వార్డులో బిజెపి బలపరిచిన అభ్యర్థులు సాహుశ్రీలత, వడ్డే అపర్ణతోపాటు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థులను అదరించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డుల అభివృద్ధికి ఎంపీ నిధులు పదిలక్షలు కేటాయించి అభివృద్ధి పరుస్తామన్నారు. బిజెపిని గెలిపిస్తే తాండూర్ మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దామని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలేశ్వర గుప్తా సాయి రెడ్డి వడ్డే సాయిలు వార్డు ప్రభరి జగన్ ముదిరాజ్ రమేష్ సాగర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ఖర్చులపై అభ్యర్థులు, ఏజెంట్లకు అవగాహన



**చేవెళ్ల, ఫిబ్రవరి 05 (జనంసాక్షి):** చేవెళ్ల మునిసిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ఖర్చులు, ఖర్చుల నిర్వహణకు సంబంధించిన విధి విధానాలపై వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లకు అవగాహన కార్యక్రమాన్ని గురువారం మునిపాలిటి కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా అసిస్టెంట్ ఎలక్షన్ అథారిటీ, మున్సిపల్ కమిషనర్ చేవెళ్ల ఎస్.వెంకటేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎన్నికల నిబంధనలు, ఖర్చుల పరిమితులు, ఖర్చుల లెక్కల నిర్వహణపై స్పష్టమైన వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ (ఏఈఓ) అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ...ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఎన్నికల సమయంలో ప్రతి అభ్యర్థి తన ఖర్చులను పారదర్శకంగా నిర్వహించాల్సిన బాధ్యత ఉందని, ఖర్చుల వివరాలను సక్రమంగా నమోదు చేసి అధికారులకు సమర్పించాలన్నారు. అకౌంట్స్ టీం ఆఫీసర్ కృష్ణయ్య ఎన్నికల ఖర్చుల రిజిస్టర్లు, వౌచర్లు, బ్యాంక్ లావాదేవీల నిర్వహణపై వివరా లు తెలియజేశారు. ఖర్చుల విషయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో 18 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను మరోసారి నమ్మి మోసపోవద్దు

### మునిసిపాలిటీపై బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

### మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**తాండూరు ఫిబ్రవరి 5(జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికల్లో బాగంగా తాండూరు మల్ రెడ్డిపల్లి లో 1,24 వార్డుల స్ట్రీట్ కార్నర్ సమావేశంలో 24 వ వార్డు అభ్యర్థి కోట్రిక నాగలక్ష్మి మద్దత్తు గా పైలెట్ రోహిత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్, సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ తో కలిసి పైలెట్ రోహిత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల పేరుతో అసెంబ్లీ ఎన్నికలో ఓట్లు దండుకొని పారిపోయారు.నేను అడుగుతు న్నాను..మీ పించన్ రూ.2 వేల నుంచి రూ.4 వేలు చేస్తామన్నారు.. చేశారా మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఇస్తామన్నారు..కాంగ్రెస్ ను మరోసారి నమ్మి మోసపోరాదు.తాండూరు మునిసిపాలిటీపై బిఆర్ఎస్ జెండా ఎగరబోతోంది. వార్డు నెంబర్ 1లో నాగలక్ష్మి అనంత రెడ్డి, వార్డు నెంబర్ 2లో కొట్రిక నాగలక్ష్మి శ్రీకాంత్.. గెలిపించండి. గతంలో నేను మంజూరు చేసిన వార్డుకు కోటి రూపాయల నిధులతో శివాజీ చౌక్ నుండి మల్ రెడ్డిపల్లి శివారు వరకు రోడ్డు నిర్మించారు.ఈ సందర్భంగా మల్ రెడ్డిపల్లి కి చెందిన యువనాయకుడు మిరియాన్ శ్రీకాంత్ రెడ్డి, మహిళా నాయకురాలు పద్మ పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

## అధికార పార్టీకి ఓటేయ్యండి అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వండి

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు ఫిబ్రవరి 5(జనంసాక్షి):** అధికార పార్టీకి ఓటేసి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా గురువారం పట్టణంలోని వార్డ్ నెంబర్ 30, 23 కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మీహరాజ్ బేగం మరియు దొరశెట్టి సత్యమూర్తికి మద్దతుగా ముఖ్యనాయకుల సమావేశాని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వార్డలలో పర్యటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశ్వీదించాలనీ కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మున్సిపల్ చైర్మన్ గా ఉంటే తాండూర్ మరింతగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసి అద్యక్షులు దారాసింగ్, నాయకులు, అయా వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దేవనూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తా

### అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు



**తాండూరు ఫిబ్రవరి 5(జనంసాక్షి):** దేవనూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని సర్పంచ్ రేణుక దేవి కిషన్ రావు పేర్కొన్నారు. గురువారం యాలాల మండలం దేవనూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు.ఇందులో భాగంగా నే పలు అంశాలు చర్చించారు. ఇందులో నీటి సమస్య, ఐమాక్స్ లైట్లు తోపాటు పలు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రేణుక దేవి కిషన్ రావ్ మాట్లాడుతూ పాఠశాల ఆవరణ మరియు అంగన్వాడీ కేంద్రాల ఆవరణలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మద్యం సేవించి బాటిల్స్ పగలగొట్టి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని అదేవిధంగా అపరిశుభ్రతకు పాల్పడుతున్నారని అలాంటి వాటి పాల్పడితే చర్యలు తప్ప వన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోడ్క మాధవి మల్లేశం, పంచాయతీ కార్యదర్శి పావని రెడ్డి, వార్డ్ సభ్యులు, జడ్.పి.హెచ్.ఎస్, ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయులు అంగన్వాడి టీచర్స్, మాజీ ఎంపీటీసీ గోపాల్, యువ నాయకులు కిరణ్ రావు, మెట్లి కృష్ణ,ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు సూర్య ప్రకాష్, గ్రామస్తులు పాల్గొన్నారు

## అత్యంత నిరుపేద కుటుంబాల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించాలి

### డిఆర్డిఓ శ్రీనివాస్



**కొడంగల్ ,ఫిబ్రవరి 05 (జనంసాక్షి):** కొడంగల్ మండలం ఐకేపీ. సేర్పు కార్యక్రమంలో భాగంగా నిరుపేదల సర్వే కార్యక్రమం నిర్వహించి నిరు పేదల స్థితి గతుల గురించి 30 మంది కి ఒక కోచ్ చొప్పున పనిచేస్తూ గ్రామాలలో రేషన్ కార్డు లేని సభ్యులు, ఇల్లు లేక రేకుల షెడ్డు పూరి గుడిసె ఉండే సభ్యుల గుర్తింపు, ఉపాధి హామీ పనిచేయుటకు కార్డు లేని వారి సభ్యుల గుర్తింపు, బ్యాంక్ అకౌంట్స్ మరియు ఆధార్ కార్డు లేనివారి గుర్తింపు, పెన్షన్ రానివారి సభ్యుల గుర్తింపు ఇంకా నిత్యవసర మంచినీటి సదుపాయం ఐఎస్అల్,తదితర కార్యక్రమాలనుపై గౌరవ పిడి. డిఆర్డిఏ శ్రీనివాస్, ఎపిడి నర్సింహులు, ఎంపీడీవో ఉషశ్రీ ,సెర్ప్ సిబ్బంది సిసి, ఏపీఎం తో పాటు , టీజీఐఎల్పి ప్రోగ్రాం కోచులు అనగా (ఆక్టివిస్ట్) లతో ఎంపీడీవో కార్యాలయం మీటింగ్ ఆవరణలో సుదీర్ఘంగా అన్ని అంశాలపై చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా పిడి. డిఆర్డిఏ శ్రీనివాస్, ఎపిడి నర్సింహులు, ఎంపీడీవో ఉషశ్రీ మాట్లాడుతూ అత్యంత నిరుపేద కుటుంబాల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన కార్యాచరణ రూపొందించుకునే దిశగా స్పష్టత ఏర్పడింది. సంబంధిత శాఖల సమన్వయంతో అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించగా, ఈ పైలట్ ప్రాజెక్ట్ భవిష్యత్తులో మరింత సమర్థవంతమైన అమలుకు మార్గదర్శకంగా నిలుస్తుందని సమావేశంలో పాల్గొన్న అధికారులు అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో ఏపీఎం గోపాల్, టీజీఐఎల్పి జిల్లా కో.కోఆర్డినేటర్ రవి కుమార్,మండల కోఆర్డినేటర్ భూపతి, సిసిలు అరవింద్,బసంత్, తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి



**చేవెళ్ల, (జనంసాక్షి):** చేవెళ్ల మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయా లని చేవెళ్ల మాజీ ఎంపి గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీ కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపు పై దిశా నిర్దేశం సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మున్సిపాలి టీలోని అభ్యర్థులను గెలిపించేందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి కట్టుగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు చల్లా నర్సిం హారెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీంభరత్, డీసీసీ ఉపాధ్యక్షుడు బండారు ఆగి రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ లు దేవర వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు పాల్గొన్నారు.

# గ్రేటర్ కమ్యూనిటీలా? లేక గ్రేటర్ దోపిడీలా?

## కాలనీలు, అపార్టుమెంట్లు, విల్లాల్లో యజమానుల సొమ్మును దోచుకుంటున్న అసోసియేషన్ రాజ్యం

*నగరాలు విస్తరిస్తున్న కొద్దీ "గ్రేటర్ కమ్యూనిటీలు" అనే భావన ప్రజల్లో ఒక ఆశగా మారింది. భద్రత, సౌకర్యాలు, పరిశుభ్రత, సమిష్టి జీవనం, ఇవన్నీ కలిపిన ఆధునిక జీవనశైలి అని ప్రచారం చేశారు. కానీ వాస్తవంలో అనేక అపార్టుమెంట్లు, గేటెడ్ కాలనీలు, విల్లా ప్రాజెక్టుల్లో ఈ కమ్యూనిటీలు ఇంటి యజమానులపై ఆర్థిక దోపిడీకి కేంద్రాలుగా మారుతున్నాయి. ఇంటి యజమానుల ప్రయోజనాల కోసం ఏర్పాటైన అసోసియేషన్లు, నేడు కొందరి వ్యక్తిగత లాభాల కోసం పనిచేసే అధికార దుర్వినియోగ సంస్థలుగా మారడం అత్యంత ఆందోళనకరమైన విషయం.*

**అసోసియేషన్ రాజ్యం - ప్రజాస్వామ్యానికి తూట్లు**

అపార్టుమెంట్ లేదా కాలనీ అసోసియేషన్ల ఉద్దేశ్యం సామూహిక వసతుల నిర్వహణ మాత్రమే. కానీ నేడు చాలా చోట్ల ఇవి ఒక స్వతంత్ర ప్రభుత్వంలా వ్యవహరిస్తున్నాయి. ఇష్టానుసారం నిర్వహణ చార్జీలు పెంచడం, యజమానుల అనుమతి లేకుండా ఖర్చులు చేయడం, ప్రశ్నించిన వారిపై ఒత్తిడి తెచ్చడం సాధారణంగా మారింది. ఏటా కోట్ల రూపాయల నిర్వహణ నిధులు వసూలు చేస్తున్న పెద్ద అపార్టుమెంట్లలోనూ ఖర్చుల వివరాలు స్పష్టంగా వెల్లడించడం లేదు. ఆడిట్ నివేదికలు చూపించమంటే తప్పించుకోవడం, లేదా అర్థంకాని విధంగా సమర్పించడం జరుగుతోంది. ఇది స్పష్టమైన ఆర్థిక అక్రమాలకు నిదర్శనం.

**మెయింటెనెన్స్ పేరుతో దోపిడీ**

ఇంటి యజమానులపై జరుగుతున్న ప్రధాన దోపిడీ అధిక మెయింటెనెన్స్ చార్జీల రూపంలో కనిపిస్తోంది. అవసరం లేని సేవలకు కూడా డబ్బులు వసూలు చేస్తున్నారు. సెక్యూరిటీ, హౌస్‌కీపింగ్, గార్డెనింగ్, జనరేటర్ వంటి కాంట్రాక్టులు టెండర్ ప్రక్రియ లేకుండా, కొందరి సన్నిహితులకు అప్పగించడం అనేక చోట్ల జరుగుతోంది. సేవలు నాసిరకంగా ఉన్నా అదే ఏజెన్సీలు సంవత్సరాల తరబడి కొనసాగడం వెనుక కమీషన్లు, కిక్‌బ్యాక్‌లు ఉన్నాయనే అనుమానాలు బలపడుతున్నాయి. చివరికి నష్టపోయేది సామాన్య ఇంటి యజమానే.

విల్లా యజమానులు, ఓపెన్ ప్లాట్ యజమానుల పరిస్థితి కూడా అంతే దయనీయంగా ఉంది. రోడ్లు పాడైపోయినా, పార్కులు నిర్వహణ లేకున్నా, డ్రైనేజ్ సమస్యలు పరిష్కారం కాకున్నా చార్జీలు మాత్రం నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి.



**బాధ్యత లేని వ్యవస్థ-బలహీనమైన చట్టాలు**

ఈ దోపిడీకి ప్రధాన కారణం సర్కారు పర్యవేక్షణ లేకపోవడమే. అపార్టుమెంట్ ఓనర్‌షిప్ చట్టాలు, సొసైటీ రిజిస్ట్రేషన్ చట్టాలు ఉన్నా అమలు శూన్యం. అసోసియేషన్ ఖాతాలపై ప్రభుత్వ ఆడిట్ లేదు, ఫిర్యాదుల పరిష్కారానికి సమర్థవంతమైన వ్యవస్థ లేదు. అసోసియేషన్ ఎన్నికలు కూడా చాలాసార్లు నాటకంగానే జరుగుతున్నాయి. అదే వ్యక్తులు ఏళ్ల తరబడి పదవుల్లో కొనసాగుతూ నియమాలను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. జనరల్ బాడీ మీటింగ్స్ కేవలం రూపకల్పనగానే మిగిలిపోతున్నాయి.

**బలహీన వర్గాలపై వేధింపులు**

వృద్ధులు, ఒంటరి యజమానులు, అద్దెకున్నవారు ఈ వ్యవస్థలో ఎక్కువగా వేధింపులకు గురవుతున్నారు. చార్జీలపై ప్రశ్నిస్తే నీరు, పార్కింగ్, ఇతర సౌకర్యాలు నిలిపివేయడం వంటి చర్యలు రాజ్యాంగ విరుద్ధమైనప్పటికీ జరుగుతున్నాయి. ఇంటి యజమాని తన సొంత ఇంట్లోనే భయంతో జీవించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇది ప్రజాస్వామ్యానికి మచ్చగా చెప్పుకోవాలి.

**తక్షణ సంస్కరణలు అవసరం**

ఈ సమస్యపై ప్రభుత్వాలు, న్యాయవ్యవస్థ తక్షణమే స్పందించాలి. మెయింటెనెన్స్ చార్జీలపై స్పష్టమైన మార్గదర్శకాలు, టెండర్ విధానం తప్పనిసరి, ఖాతాల ఆన్‌లైన్ వెల్లడింపు, అసోసియేషన్ పదవులకు కాల పరిమితి, నివాసితుల ఫిర్యాదులకు ప్రత్యేక ట్రిబ్యునల్ అత్యవసరం. అలాగే, ఇంటి యజమానులు కూడా మౌనంగా ఉండకూడదు. భయం, నిర్లక్ష్యం అవినీతికి బలం చేకూరుస్తాయి. గేటెడ్ కమ్యూనిటీలోకి అడుగుపెట్టినంత మాత్రాన ప్రజాస్వామ్యం ముగిసిపోదు.

**అభివృద్ధికి చిహ్నంగా ఉండాలి**

గ్రేటర్ కమ్యూనిటీలు సమిష్టి అభివృద్ధికి చిహ్నంగా ఉండాలి, కానీ సమిష్టి దోపిడీకి కాదు. అసోసియేషన్ సభ్యులు తాము ప్రజల ప్రతినిధులమని, యజమా నులు కాదని గుర్తుంచుకోవాలి. ఇల్లు అనేది ప్రశాంతతకు చిరునామా కావాలి పోరాటానికి కాదు. ఈ అసోసియేషన్ దోపిడీకి అడ్డుకట్ట పడేవరకు కమ్యూనిటీ జీవన స్వప్నం నెరవేరదు.



**డా. జితేందర్ రావు తనుగుల**
**సీనియర్ జర్నలిస్ట్**



# ఆధ్యాత్మిక అభివృద్ధికి ఆలయం ఉపయుక్తం

## గణేష్‌నగర్‌లో బీరప్ప ఆలయ నిర్మాణానికి మాజీ కార్పొరేటర్ విరాళం

**బోడుప్పల్, ఫిబ్రవరి 5 (జనంసాక్షి)** : బోడుప్పల్ సర్కిల్ పీర్జాదిగూడ డివిజన్ గణేష్ నగర్ కాలనీలో నూతనంగా నిర్మాణంలో ఉన్న బీరప్ప దేవాలయానికి మాజీ కార్పొరేటర్ బండి రమ్య సతీష్ గౌడ్ రూ.51,000 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రాంతీయ ప్రజల ఆధ్యాత్మిక అభివృద్ధికి దేవాలయ నిర్మాణం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఆలయ నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తయ్యేందుకు తనవంతు సహాయం అందించడం ఆనందంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు సోమలింగం, విష్ణుపురి కాలనీ అధ్యక్షులు అమర్, సత్యనారాయణ, మురళి, శ్రీ సాయి అపార్ట్మెంట్ కమిటీ సభ్యులు శేఖర్, ప్రదీప్, పరుశురాం, శ్రీరామ్, కొల్తూరు భాస్కర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నిరంతరం పారిశుధ్య కార్యక్రమం

## తార్నాక సర్కిల్ 43లో స్వచ్ఛత చర్యలు ముమ్మరం

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 05 (జనంసాక్షి)** : గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి ఆదేశాల మేరకు, తార్నాక వార్డు పరిధిలోని హనుమాన్ నగర్‌లో ఉన్న హనుమాన్ ఆలయ పరిసర ప్రాంతాల్లో విస్తృత స్థాయి పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. ప్రజారోగ్య పరిరక్షణతో పాటు పరిశుభ్రమైన నగర నిర్మాణమే లక్ష్యంగా ఈ స్వచ్ఛత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ తార్నాక డివిజన్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి, డీఈఈ (ఎస్‌డబ్ల్యూఎం) జి. నాగమణి, ఏఈఈ (ఎస్‌డబ్ల్యూఎం) ఎం. వినయ్ కుమార్, ఎస్ఎఫ్ఏ నాగేష్, ఎస్‌బీఎం జోనల్ నిపుణురాలు ప్రియ, అలాగే రామ్‌కీ సంస్థ ప్రతినిధి మమత పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం, పరిసర రహదారులు, కాలనీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి, శానిటేషన్ సిబ్బంది ద్వారా సంపూర్ణ శుభ్రత పనులు చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ.. నగర అభివృద్ధిలో పారిశుద్ధ్యం కీలకమైన అంశమని, దేవాలయాలు, జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు కూడా స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, చెత్తను నిర్దిష్ట ప్రదేశాల్లోనే వేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. జీహెచ్ఎంసీ అధికారులు మాట్లాడుతూ, తార్నాక సర్కిల్ 43 పరిధిలో ఇలాంటి పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని, ప్రజలకు ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యమని తెలిపారు.



### గ్యారెంటీగా చెబుతున్నం

# ఆశ పెట్టం..ఆకాశంకు నిచ్చెన వేయం

- రూ. కోట్ల హామీలు ఇవ్వం..సేవకులుగా ఉంటాం.
- ఆశ పెట్టం..ఆకాశంకు నిచ్చెన వేయం.
- రూ. కోట్ల హామీలు ఇవ్వం..సేవకులుగా ఉంటాం.
- తాండూరు మునిసిపల్ ఎన్నికల బిఆర్ఎస్ మేనిఫెస్టో-2026 విడుదల.
- మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి.




**తాండూరు ఫిబ్రవరి 5(జనంసాక్షి) :** తాండూరు ప్రజలకు కనీస సౌకర్యాలను కల్పిస్తామని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మునిసిపల్ ఎన్నికల బిఆర్ఎస్ మేనిఫెస్టో-2026 విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ (తాగునీరు..వీధి దీపాలు.. మురుగునీటి వ్యవస్థ),ప్రతిరోజు చైర్ పర్సన్ మరియు కౌన్సిలర్లు మార్నింగ్ వాక్ చేపడుతారు..నిత్యం ప్రజలకు చైర్ పర్సన్ మరియు కౌన్సిలర్లు అందుబాటులో ఉంటారు..బిఆర్ఎస్ ప్రజాప్రతినిధుల పనితీరుపై నెల వారిగా పార్టీ సమీక్ష నిర్వహిస్తుంది.ఇంటింటి చెత్త సేకరణకు సరికొత్త విధానం.(ఎలాంటి యూజర్ ఛార్జీలు వసూలు చేయం).రోడ్ల శుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణకు విశేష ప్రాధాన్యం..పార్కుల నిర్వహణలో కాలనీవాసుల భాగస్వామ్యం.

.ప్రతివార్డులో వార్డు ప్రజలతో వార్డు కమిటీల ఏర్పాటు.(గెలిచిన నెల రోజులలో ప్రక్రియ ప్రారంభం).ప్రజా సమస్యల ఫిర్యాదుకు టోల్ ఫ్రీ నెంబర్.ప్రతి వార్డులో మునిసిపల్ మినరల్ వాటర్ ప్లాంట్.(రూ.5కు 20 లీటర్ల తాగునీటి పంపిణీ).మహిళలు..యువతులకు ఉపాధి కల్పనలో ఉచిత శిక్షణ..యువతకు విభిన్న రంగాలలో ఉచిత శిక్షణ.సమస్యల పరిష్కారంకు ఇంటి వద్దకే అధికారులు.ఎంపీ మరియు ఎమ్మెల్యే సహకారంతో కేంద్రం..రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు..ప్రతి ఆరు మాసాలకు ఒకసారి చైర్ పర్సన్ మరియు కౌన్సిలర్ల పనితీరుపై నివేదిక.పచ్చదనంను పెంపొందించడానికి ప్రత్యేక విభాగం.తాండూరు శివారు కాలనీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు.ప్రతినెలా మునిసిపల్ కౌన్సిల్ సమావేశం.

పారదర్శక.జవాబుదారి పాలనకు ప్రాధాన్యం..ప్రతి సోమవారం చైర్ పర్సన్ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్.మునిసిపాలిటీ ఆధ్వర్యంలో అన్నపూర్ణ క్యాంటీన్ ఏర్పాటు. రూ.10కే రుచికరమైన భోజనం.పోలీసు శాఖ సమన్వయంతో ట్రాఫిక్ నియంత్రణ, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు. ప్రజలను తీవ్రంగా పీడిస్తున్న కుక్కల బెడద నుంచి విముక్తి కల్పిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీశైల్ రెడ్డి, రాజుగౌడ్, నర్సింలు,డాక్టర్ సంఫత్ కుమార్, నరేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# రేగులకుంట చెరువు పరిధి 370 గజాల కబ్జా

- తప్పుడు సర్వే నంబర్‌తో నాలుగంతస్తుల భవనం
- 'జనం కోసం' ఫిర్యాదుకు స్పందన.. వాల్టా చట్టం కింద కేసు
- తహసిల్దార్ వెంకారెడ్డి నోటీసులు జారీ



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 5 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి ప్రాంతంలో అవినీతి, భూ కబ్జాలపై అవిశ్రాంతంగా పోరాడుతున్న 'జనం కోసం' స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి మరోసారి తన నిబద్ధతను చాటుకున్నారు. హఫీజ్‌పేట్ డివిజన్ రేగులకుంట సర్వే నం.151లో తప్పుడు సర్వే నంబర్‌తో 370 గజాలు కబ్జా చేసి నాలుగంతస్తుల భారీ భవనం నిర్మించిన ఘటనపై ఆయన చేసిన ఫిర్యాదుకు స్పందించిన తహసిల్దార్ వెంకారెడ్డి వాల్టా ఆక్ట్ 2002 కింద నోటీసులు జారీ చేశారు.

కసిరెడ్డి భాస్కర్ రెడ్డి సమగ్ర సమాచారంతో హైడ్రా, జిల్లా కలెక్టర్, సరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో అధికారులు మేల్కొన్నారు. గురువారం తహసిల్దార్ వెంకారెడ్డి స్వయంగా రేగులకుంట చెరువు పరిధి అక్రమ నిర్మాణానికి నోటీసులు అందజేసి పూర్తి వివరాలు కోరారు. ఈ సందర్భంగా కసిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ "అధికారులకు వారి బాధ్యతలు గుర్తు చేయాల్సిన దుస్థితి దౌర్భాగ్యకరం. అయినా సామాజిక న్యాయం, ప్రజల భవిష్యత్తు కోసం ఈ పోరాటం నిరంతరం కొనసాగుతుంది. శేరిలింగంపల్లి ప్రాంతంలో ఇలాంటి మరిన్ని అక్రమాలను బయటపెట్టి ప్రజలకు మేలు చేకూరుస్తాను" అని స్పష్టం చేశారు. గత కొంతకాలంగా శేరిలింగంపల్లిలో ఎవరికీ భయపడకుండా అవినీతి, కబ్జాలపై పోరాడుతూ ఎన్నో ఘటనలను బయటపెట్టిన కసిరెడ్డి భాస్కర్ రెడ్డి చొరవకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది.

## మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్‌లో 'షాడో' పాలన..

అందిన భవనాల యజమానులతో బేరసారాలు సాగించడం, వివాదాలను సెటిల్ చేయడం ఇతని ప్రధాన పనిగా మారింది. సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను గుర్తించి చర్యలు తీసుకోకుండా భారీగా వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ రికార్డులు, అధికారిక ముద్రలు కేవలం ప్రభుత్వ ఉద్యోగుల పర్యవేక్షణలోనే ఉండాలి. కానీ మల్కాజిగిరి, మౌలాలి సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో ఒక ప్రైవేట్ వ్యక్తి పెత్తనం చెలాయిస్తుండటంపై స్థానికులు మండిపడుతున్నారు. అసలు అధికారి కేవలం సంతకాలకే పరిమితమై వసూళ్ల పర్వం అంతా ఈ 'షాడో' అధికారి నడిపిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజాధనాన్ని అక్రమంగా దండుకుంటూ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న ఇటువంటి ధోరణిపై మున్సిపల్ కమిషనర్ మరియు ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపితే మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## బోర్డు విలీనం అంశంపై అవసరమైతే ఢిల్లీలో ధర్నా చేపడతాం: జనతా కాంగ్రెస్ నేషనల్ పార్టీ

**జనతా కాంగ్రెస్ నేషనల్ పార్టీ ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కారానికి ప్రతి నెల ప్రజా దర్బార్**



**సికింద్రాబాద్ (జనంసాక్షి):** కంటోన్మెంట్ బోర్డు విలీనం అంశంపై అవసరమైతే ఢిల్లీలో ధర్నా చేపడతామని జనతా కాంగ్రెస్ నేషనల్ పార్టీ నాయకులు హెచ్చరించారు. ఈ మేరకు గురువారం కంటోన్మెంట్ పరిధిలోని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనతా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సర్వేందర్ మాట్లాడుతూ...ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని, ప్రతి నెల "ప్రజా దర్బార్" నిర్వహించి సమస్యలను స్వీకరించి పరిష్కారానికి కృషి చేస్తామని ప్రకటించారు.

రాష్ట్రవ్యాప్తంగా జిల్లా, మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా యాత్ర చేపట్టి ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కార దిశగా అడుగులు వేస్తామని చెప్పారు. అనంతరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం ఎబెల్ మాట్లాడుతూ.. కంటోన్మెంట్ విలీనం అంశంపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రాజకీయ నాటకాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. ఎమ్మెల్యే చేపట్టిన నిరసనకు స్పష్టమైన లక్ష్యం లేకపోవడంతోనే అది మధ్యలో ఆగిపోయిందన్నారు. గతంలోనే లక్ష సంతకాల సేకరణ చేసి కేంద్ర రక్షణ శాఖకు పంపినట్లు గుర్తు చేశారు. బీజేపీ నేతల వ్యాఖ్యలను ఖండిస్తూ, కంటోన్మెంట్ బోర్డు వద్ద బడ్జెట్ ఉందా? ఉంటే ప్రతి వార్డుకు ఎంత ఖర్చు చేస్తున్నారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. కేంద్రం నుంచి రావాల్సిన రూ.1200 కోట్ల నిధులు ఎందుకు రాలేదో చెప్పాలన్నారు. బోర్డు పరిధిలోని బీ-3, బీ-4 భూముల విషయంలో అధికారులు, రాజకీయ నాయకులు కుమ్మక్కై అక్రమ కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సామాన్యుల ఇళ్లపై మాత్రం కఠిన చర్యలు తీసుకుంటూ కూల్చివేతలు జరుపుతున్నారని విమర్శించారు. బడా బాబులకు వర్తించని నియమాలు పేదలకు ఎందుకు వర్తిస్తున్నాయో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బోర్డు విలీనం కోసం అవసరమైతే ఢిల్లీలో ధర్నా చేపట్టేందుకు వెనకాడబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనతా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సెక్రటరీ ఎన్. అశోక్ కుమార్ ముదిరాజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేష్ ముదిరాజ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు కీజర్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు ప్రతాప్, అరుణ్, విజయ్ పాల్గొన్నారు.

## శిక్షణ తరగతులు ఎంతో కీలకం:డాక్టర్ సంబిత్ సాహూ

**దీర్ఘకాలిక, తీవ్రమైన నొప్పులపై కిమ్స్ ఆస్పత్రిలో వర్క్ షాప్**



**సికింద్రాబాద్ (జనం సాక్షి):** దీర్ఘకాలిక, తీవ్రమైన నొప్పికి చికిత్స చేయడంలో వస్తున్న ఆధునిక పద్ధ తులపై వైద్యులకు మరింతగా అవగాహన అవసరమని, ఆ దిశగా శిక్షణ తీసుకోవాల్సిన వసరముందని కిమ్స్ హాస్పిటల్స్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సంబిత్ సాహూ అన్నారు.ఈ మేరకు కిమ్స్ ఆసుపత్రిలో దీర్ఘకాలిక, తీవ్రమై న నొప్పులపై కిమ్స్ నిర్వహిస్తున్న వర్క్ షాప్‌ను ఆయన పొద్దార్ ఐఎస్ఎస్ పి అధ్యక్షుడు డాక్టర్ కృష్ణ పోద్దార్,కార్యదర్శి డాక్టర్ అనురాగ్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ నాగలక్ష్మి పట్నాతో కలిసి ప్రారంభించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నొప్పి నివారణకు అందుబాటులో ఉన్న చికిత్స విధానాలపై వైద్య నిపుణులను అప్‌డేట్ చేయడం, రోగులవారీగా ఎవరికి అవసరమైన నొప్పి నివారణ పద్ధతులు వారికే అందజే సేలా శిక్షణ ఇవ్వడం ఈ వర్క్ షా ప్ లక్ష్యమన్నారు. పెరిఆపరేటివ్ సెటప్, దీర్ఘకాలిక నొప్పినివారణ క్లినిక్‌లలో..నొప్పిన సమ ర్థంగా తొలగించడానికి అల్ట్రాసౌండ్, ఫ్లూరోస్కోపీల విస్తృత వాడకంపై మేం ప్రధానంగా దృష్టిపెట్టాం. అవ గాహ న పెంపొందించడానికి ఈ వర్క్ షాపు దోహదపడుతుందన్నారు. తీవ్రమైన,దీర్ఘకాలికనొప్పి నివారణ చికిత్స వల్ల నొప్పి తగ్గుతుంది, ఫలితంగా పని తీరు మెరుగుపడి, జీవన నాణ్యత పెరుగుతుం దన్నా రు. సాధారణ చికిత్స విఫలమైనప్పుడు, శస్త్రచికిత్స చే యిం చుకోవడం కుదర నప్పుడు ఫ్లూరోస్కోపీ, అల్ట్రాసౌండ్ వంటి ఈ పద్దతులు ఉపయోగపడతాయి. ఫ్లూరో స్కోపీ, అల్ట్రాసౌండ్ తో చికిత్సలో భద్రత, సమర్థతను పెంచుతుందని చెప్పారు.

# పేదల ఇళ్లు ఇవ్వకుండా కాంగ్రెస్ నిర్లక్ష్యం

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 5 (జనంసాక్షి) :**
పేదలకు నిర్మించిన ఇళ్లను ఏళ్లు గడుస్తున్నా ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ మండిపడ్డారు. మారేడుపల్లిలో డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టించి ఇంతవరకు కేటాయించకపోవడం ప్రభుత్వ చేతకాని తనానికి నిదర్శనమని, సంవత్సరన్నరగా ఈ పని చేయించలేకపోయినందుకు ఒక ఎంపీగా సిగ్గుతో తలదించుకుంటున్నానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు వెంటనే కేటాయించాలని డిమాండ్ చేస్తూ లబ్ధిదారులు చేపట్టిన ఆందోళనకు మద్దతుగా ఎంపీ ఈటెల రాజేందర్ ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇది దుర్మార్గమైన, దిక్కుమాలిన ప్రభుత్వమని విమర్శించారు. ప్రజల జీవితాలతో ఆడుకునేవాడు, కన్నీళ్లు తెప్పించేవాడు ఎన్నడూ బాగుపడడని హెచ్చరించారు. వీరంతా పేద ప్రజలు.. వారికి తిట్టే, కొట్టే శక్తి లేకపోవచ్చు కానీ శపించే శక్తి ఉంటుందని, వారి శాపం ఊరికే పోదని ఆయన అన్నారు. ఏగాదికాలంగా ఈ బస్తీకి పోతున్నా.. ఎవరికీ సమస్యలు పరిష్కరించే బాధ్యత లేదు. కంటోన్మెంట్‌లో ఎవరికి వారే మోనార్కులయ్యారు.. ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు గౌరవం లేదు. తన 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇంత దిక్కుమాలిన పరిస్థితి ఎప్పుడూ చూడలేదు.. ఒక్కొక్కరికి కళ్లు నెత్తికెక్కాయని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 2017లో ఈ ఇళ్లు కట్టడం పూర్తయింది. ఆనాడు భూమి ఇచ్చిన పేదలకు ఇచ్చిన హామీ మేరకు ఇళ్లు ఇచ్చే దమ్ము ఈ ప్రభుత్వానికి లేదు. ఎన్నిసార్లు అడిగినా కలెక్టర్ పట్టించుకోవడం లేదు. ఈ శాఖ మంత్రికి చెప్పినా పనికాలేదు. ఇంచార్జ్ మంత్రి పొన్నం కూడా ఏమీ చేయలేదు. ఒక ఎంపీగా కలెక్టర్ ఆఫీస్‌లో ధర్నాకు నేను కూడా పోయా. వారం రోజుల్లో చేస్తామన్నారు. ఇప్పటికీ చేయలేదు.. మళ్లీ ప్రజలు రోడ్డెక్కే పరిస్థితి తెచ్చారు.. పేదలను వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చలనం లేకపోతే ప్రభుత్వాన్ని ఏమనాలి? తిట్టడానికి మాటలు రావడం లేదని మండిపడ్డారు. మీ ప్రభుత్వానికి పేదలకు ఇళ్లు పంపిణీ చేసే కెపాసిటీ ఉందా లేదా తేల్చి చెప్పండని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం వీళ్లంతా పేదవాళ్లే కదా అనుకోవచ్చు. కానీ వీరి కన్నీళ్లకు తెలంగాణ ప్రజల మద్దతు ఉంది. ఈ కన్నీళ్లు ఈ ప్రభుత్వ పతనానికి దారి తీసే శక్తి ఉంటుందని మరచిపోవద్దని హెచ్చరించారు. ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం కూడా ఇలానే విర్రవీగింది. ఇపుడు ఏమైందో చూస్తున్నాం. ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నా.. వెంటనే వీరికి ఇళ్లు కేటాయించాలి లేదంటే ఈ ప్రభుత్వానికి పర్యవసానం తప్పదని ఆయన అన్నారు.